కానడ రాగం    ఆది తాళం
పల్లవి
అందముగ ఈ కథవినవే రజతాచలసదనా పరిహసిత
వినిందితారవింద చంద్రవదనా కుందబృందసుందర రదనా
అనుపల్లవి
మందయాన దశరథవసుధేశుడు మాన్యయశుడు అయోధ్యాకాంతుడు
పొందుగదనయులు లేనందుకు వగచెంది వసిష్ఠునిజేరిపల్కె సా
చరణం-౧
మనవి వినుము స్వామీ నాకిక శ్రీమంతులైన సుతులు ఏవెరుపున
జనియించెద రాత్మజహీనునకు ధనంబు సుఖతరంబు కాదుకదా
అనిన రాజుకనియె నా వశిష్ఠుడు జననాయక నీకు కొడుకులు
ఘనులు మలయశోధనులు నల్వురిక గల్గెదరందుకుపాయము గలదనె సా
చరణం-౨
శాంతుడైన ఋష్యశృంగమౌనీశ్వరుని బిలువనంపుమీవు-వితాంత
పుత్రకామేష్ఠి నిరంతర సంతోషస్వాంతుడవై యొనరింపుము
అంతయు త్వరగా ననుడును శాంతాకాంతుని రావించి రిపుదుర్దాంతుడు
మునిపరివృతుడై సరయువుచెంత యజ్ఞదీక్ష చేకొనినిలచె  సా
చరణం=3

వేదమంత్రములు బలుకుచు శుచియై వేల్వగహు తవహుడు హవ్యము
సాదరముగ గైకొని తగ ప్రదక్షిణాదులలర జ్వలియించెను ప్రభుడై
ఖేదహరుడు యజ్ఞేశుడు దశరథమేదినీశ్వరునకు శుభ
సంపాదకమగు పాయసపాత్రమొసగి పరమాత్ముడు సుతుడగునీకనిచనె సా
చరణం-౪
లలినలరిరిమౌనులు లబ్ధమనోరథుడై దశరథుడు ముదమున
జెలగుచు ఋష్యశృంగ వశిష్ఠులచే ననుజ్ఞగొని హవిస్సువేడుకను
కలితగుణుడు కౌసల్యకుసగమును కైకకుసగమొసగ వారలు దెలిసి
సుమిత్రకు తమ యంశంబులందెలమి సగముసగమొసగిరి విరతా
చరణం-౫
పరమాన్నము భుజియించిన ముప్వురు తరుణులుగర్భిణులై వెలిగిరి
నిరతము సురకాంతలనగ తొమ్మిదినెలలునిండ కౌసల్యగనెను సుతుని
పరగ చైత్రశుద్ధనవమిని పునర్వసు నక్షత్రమున సుమనోహర
కర్కాటక లగ్నముననను శేషాచలేశుడగు హరిజనియించె సా